మోతె సభతో సత్తా చాటుతాం




# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 12 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర



- దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర
- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి

హైదరాబాద్, ఏప్రిల్ 11: కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరో రకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు.

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట,ఏప్రిల్11 : పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఫూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపు తోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు

## ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే

- కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు
- అనేక హామీలతో డబ్బా కొటట్ఇన రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్





హైదరాబాద్, ఏప్రిల్ 11: ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం




- అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి
- సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు
- మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు

## విజయ్ 'జననాయగన్' లీక్‌తో బిజెపికేం సంబంధం

- కేంద్రమంత్రి మురుగన్‌పై ఆరోపణలు సరికాదు
- నేనూ విజయ్ అభిమానినే అన్న అన్నామలై

## మా వద్ద నాణ్యమైన చమురు ఉంది

- కొనడానికి ముందుకు రండి : ట్రంప్ పిలుపు



వాషింగ్టన్,ఏప్రిల్11 : ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు అతిపెద్ద చమురు ఆర్థిక వ్యవస్థలైన రష్యా, సౌదీ అరేబియా కంటే తమ వద్దే ఎక్కువ చమురు ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన చమురు, గ్యాస్‌ను నింపుకోవడానికి ప్రపంచ దేశాలకు చెందిన అనేక ఖాళీ చమురు ట్యాంకర్లు అమెరికా తీరం వైపు వస్తున్నాయని పేర్కొన్నారు. 'మేము మీకోసం ఎదురు చూస్తున్నాం.. త్వరితగతిన స్పందించండి' అంటూ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడికైనా చమురు ఎగుమతి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. మరికొన్ని గంటల్లో ఇరుదేశాల మధ్య చర్చలు ప్రారంభమ వ్వనున్న నేపథ్యంలో ఇరాన్ అమెరికాకు పలు షరతులు విధిస్తుండడంతో కాల్పుల విరమణ ప్రయత్నాలు ఆలస్యమవుతున్నాయి.

## 200కు పైగా సీట్లలో గెలిస్తున్నాం

- ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వ ఏర్పాటు
- ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధీమా



చెన్నై,ఏప్రిల్11 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్దాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టివేశారు. పళని స్వామి కట్టుకథలపై తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు.

## 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం

- ప్రజాపాలనలో రోడ్డు భద్రతపై చైతన్యం: డిజిపి

హైదరాబాద్, ఏప్రిల్ 11: రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్–అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌ల నుంచి సీఎం వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించినట్లు డీజీపీ తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8 నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

- అ్రందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు
- బ్రెంగాల్ ప్ర్రచార సభలో ప్రధాని మోడీ



కోల్‌కతా,ఏప్రిల్11 : పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్‌రెడ్డి తప్పు చేశారు

- కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



ములుగు,ఏప్రిల్11 : కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లు తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే

## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి





న్యూఢిల్లీ,ఏప్రిల్11 :మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికిఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

- త్రన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసే యత్నం
- ఎ్రన్నికల ప్ర్రచారసభలో మమతా బెనర్జీ విమర్శలు



కోల్‌కతా,ఏప్రిల్11 : ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్ల కుండా చేసేందుకు ప్రయ త్నించినట్టు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు.

## గురుకుల వ్యవస్థ నిర్వీర్యం

### బిఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్



హైదరాబాద్, ఏప్రిల్ 11: కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని బిఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. గురుకులాలపై ఒక్క రోజైనా సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేసిండా అని ప్రశ్నించారు. గురుకులాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని శ్రీనివాస్ మండి పడ్డా రు. కేసీఆర్ సృష్టించిన బ్రాండ్‌ను నాశనం చేశారని విమర్శించారు. పేద విద్యార్థులంటే ఎందుకంత ద్వేషమని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. గురుకులాలు నాశనం కావడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడా నికేనా ఈ కుట్ర అని నిలదీశారు. గురుకలాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. సమస్యలపై విద్యార్థులు మొరపెట్టు కున్నా పట్టించుకోవడం లేదని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. గురుకుల విద్యార్థుల మరణాలకు సంతాపం తెలిపిండా అని నిలదీశారు. ముఖ్యమంత్రే కదా విద్యాశాఖ మంత్రి.. మరి గురుకులాలు ఎందుకు సర్వనాశనమయ్యాయని ప్రశ్నించారు. విద్యా ర్థులంటే ముఖ్యమంత్రికి లెక్కలేదా అని నిలదీశారు. వేల కోట్ల రూపాయలు ఎన్నికల కోసం ఖర్చుపెడుతున్నారని.. ఎక్కడ ఎన్నికలు జరిగిన కోట్లు కుమ్మరిస్తున్నారని అన్నారు..గురుకులాల కోసం మాత్రం ఒక్క రూపాయిని కేటాయించడం లేదని ధ్వజమెత్తారు.

## అంబులెన్స్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

### ప్రమాదంలో ఇద్దరు మృతి..ఒకరికి గాయాల

కామారెడ్డి,ఏప్రిల్11: కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న అంబులెన్స్‌ను వేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు బస్సు వెనక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్ సలేహ భాను(63), అంబులెన్స్ డ్రైవర్ షేక్ సర్దార్ (35) ఘటనా స్థలిలోనే మృతి చెందారు. పేషెంట్ భర్త సైఫుల్లా ఖాన్ (76) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. సలేహ భాను ఆరోగ్యం క్షీణించడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ఆదిలాబాద్‌లోని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వెనుక నుంచి అతి వేగంగా దూసుకొచ్చిన ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో అంబులెన్స్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సు డ్రైవర్‌పై నిర్లక్ష్యంగా వాహనం నడపడం, అతి వేగం వంటి ఆరోపణలతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## 20న మోతెలో భారీ బహిరంగ సభ

### సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు



జగిత్యాల,ఏప్రిల్11 : జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజా భీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్‌రెడ్డిమార్గదర్శనం,సూచనలతోముందుకెళ్తామని స్పష్టం చేశారు.

## గజ్వేల్‌రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయండి

### పెండింగ్ పనులు పరిశీలించిన ఎంపి రఘునందన్



సిద్దిపేట,ఏప్రిల్11:గజ్వేల్ అభివృద్ధికి ఈ రింగ్ రోడ్డు కీల కమైనదని..నిలిచిపోయిన పనుల ను వెంటనే పూర్తి చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. శనివారం గజ్వేల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డును రఘునందన్ రావు పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల నర్మెట్టకు వచ్చినప్పుడు అసంపూర్తిగా ఉన్నా గజ్వేల్ రింగ్ రోడ్డు వ్యవహారం గురించి వివరించానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పుడు పరిష్కరిస్తామని సభ వేదికగా చెప్పారని ప్రస్తావించారు. రింగ్ రోడ్డు పూర్తి కావడానికి 151 మీటర్ల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఒక రైతుని పిలిచి ఒప్పించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం అంతా కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. రింగ్ రోడ్డు వ్యవహారంలో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి తానే స్వయంగా వచ్చి పరిశీలించానని తెలిపారు. జిల్లా ఎంపీగా భూమి ఇచ్చే రైతుతో మాట్లాడి ఈ పనులపై చొరవ తీసుకుంటానని అన్నారు. ఒక వేళ రైతు భూమి ఇచ్చే వ్యవహారంలో అంగీకరించని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# మోతె సభతో సత్తా చాటుతాం


- రేవంత్ కళ్లు తెరిపిస్తాం అన్న కొప్పుల
- స్థలపరిశీలన చేసిన నేతలు



జగిత్యాల,ఏప్రిల్11 : మోతె సభతో బిఆర్ఎస్ సత్తా చాటుతామని, రేవంత్ కళ్లు తెరిపిస్తామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మోతెలో స్థలాన్ని సందర్శించిన సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. రెండేళ్లలోనే రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటినీ కూడా నెరవేర్చలేదన్నారు. జగిత్యాల సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని తెలిపారు. జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సభా ఏర్పాట్ల కోసం మోతె రోడ్డు పక్కన గల స్థలాన్ని జీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ, విద్యాసాగర్‌రావు, పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. జగిత్యాల సభను భారీగా నిర్వహించనున్నట్లు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని, లక్ష మందితో సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, లోక బాపురెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# లాయర్ ఫిర్యాదుకు ప్రతిగా మంగ్లీ కేసు

- నార్సింగ్ పోలీస్ స్టేసన్‌లో లాయర్‌పై ఫిర్యాదు



హైదరాబాద్,ఏప్రిల్11 : ప్రముఖ సింగర్ మంగ్లీ తనను సుభా సియపోగు అనే న్యాయవాది వేధిస్తున్నానంటూ నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అప్రతిష్ఠ పాలు చేస్తానని బెదిరిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగ్లీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తాను రూ.150 కోట్ల మోసానికి పాల్పడ్డానంటూ సుభా సింగబోష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంగ్లీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. మార్చి 21న సుభా సియపోగు పేరుతో ఒక వ్యక్తి తనను పరిచయం చేసుకున్నాడని, అప్పటి నుంచి అమర్యాదగా, బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నాడని ఫిర్యాదులో వివరించారు. తనను కలవాలని సదరు వ్యక్తి తీవ్ర ఒత్తిడి చేశాడని, అందుకు నిరాకరించడంతో సోషల్ మీడియాలో, బయట అప్రతిష్ట పాలు చేస్తానని బెదిరించినట్లు మంగ్లీ ఆరోపించారు. తనకు ఎలాంటి సంబంధం లేని కరెన్సీ నోట్లు ఉన్న వీడియోలను చూపించి, మరో వ్యక్తితో కలిసి తనపై అవమానకర వ్యాఖ్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ పరిణామాల వల్ల తన కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, తన వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతింటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మంగ్లీ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన నార్సింగి పోలీసులు, నిందితుడు సుభా సింగబోష్‌పై బిఎన్ఎస్ సెక్షన్లు 79, 351(3) కింద కేసు నమోదు చేశారు. అయితే ఇప్పటికే మంగ్లీపై పంజగుట్ట స్టేషన్‌లో న్యాయవాది కేసు నమోదు చేశారు. దీంతో పరస్పరం కేసులు నమోదు అయ్యాయి.

# హైవేపై నిలిపిన వాహనాలే టార్గెట్

- డీజిల్ దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు
- వేయి లీటర్ల డీజిల్ సహా వాహనాలు స్వాధీనం



నల్గొండ,ఏప్రిల్11 : రోడ్డుపక్కన నిలిపి ఉంచిన వాహనాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ పోలీసులు పట్టుకున్నారు. నిందితులలో ఓ మైనర్ కూడా ఉన్నాడు. ఆ ముఠా నుంచి 1000 లీటర్ల డీజిల్ సహా.. రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా డీజిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ వెల్లడించారు. హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో నిఘా పెం చిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీ సుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎంవాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికివాడేఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంటఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపో తున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉం డాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహ నాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలనిపోలీసులు సూచించారు.

# పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

- అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి
- సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు
- మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు



ములుగు,ఏప్రిల్11 : మేడారం సమ్మక్క–సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధా రాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14 000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ–ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

## హోర్మూజ్ దాటిన మరో భారతీయ నౌక

- కాల్‌ఉప విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

న్యూఢిల్లీ,ఏప్రిల్11:యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

## ఎక్సైజ్ కమిషనర్ తీరుతో మనస్తాపం

- ఉద్యోగానికి రాజీనామా చేసిన డిప్యూటి

నిజామాబాద్,ఏప్రిల్11 : జిల్లా ఎక్సైజ్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మధ్య వివాదం తీవ్ర కలకలం రేపుతోంది. ఎక్సైజ్ కమిషనర్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దూషిస్తున్నారని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆరోపించారు. తన 30 ఏళ్ల సేవలను వదులుకుంటూ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటించారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలతో మనస్తాపం చెంది, ఆస్పత్రి పాలైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలు, వేధింపులు తట్టుకోలేకే ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. బదిలీల్లో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. లోయర్ క్యాడర్ ఉద్యోగుల ముందు కమిషనర్ ఇష్టానుసారం మాట్లాడడం బాధ కలిగించిందని భావోద్వేగానికి గురయ్యారు. ఆత్మాభిమానాన్ని చంపుకొని ఉద్యోగం చెయ్యలేనంటూ ప్రభుత్వానికి డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి లేఖ సైతం రాశారు.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

### అధికారికంగా ప్రకటించిన బోర్డు



హైదరాబాద్, ఏప్రిల్ 11: తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలి తాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి




హైదరాబాద్, ఏప్రిల్ 11: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. అతివేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో, ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాతబస్తీకి చెందిన అబ్దుల్ సోహెద్ (20) షేక్ సాహిల్ (17)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తున్నట్లు సమాచారం. పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎప్పుడు ఎన్నికలొచ్చనా..అవి కెసిఆర్ ఎన్నికలే



కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిాదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమ నేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తద్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్న ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయా నికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తృణమూల్‌కుఓటమి భయం


తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పుడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు. ఎస్ఐఆర్ పక్రియ కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. తొలగించిన 90 లక్షల మంది ఓటర్లలో 60 లక్షల మంది హిందువులు, 30 లక్షల మంది ముస్లింలు ఉన్నారు. బెంగాలీ మాట్లాడినంత మాత్రమే మనం భారతీయులం కాదా? నిరంతరం పౌరసత్వం నిరూపించుకోవాలా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామ ంటూ బీజేపీ ఎన్నికల హామీపై మాట్లాడుతూ, ఈ చర్యను వెనుకబడిన వర్గాలపై నేరుగా దాడి చేసేందుకు, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొట్టేందుకు జరుపుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో యూసీసీని అమలు చేసేది లేదన్నారు. రాష్ట్రంలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చి.. ఢిల్లీలో బీజేపీకి ఉద్వాసన పలుకుతామని, ఆ వెంటనే యూసీసీని రద్దు చేస్తామని మమత స్పష్టం చేశారు.

# క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

- ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి
- ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి
- కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'
- శిక్షణ తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు



అమరావతి,ఏప్రిల్11 : పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్ పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచు కోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# విజయ్ 'జననాయగన్' లీక్‌తో బిజెపికేం సంబంధం

- కేంద్రమంత్రి మురుగన్‌పై ఆరోపణలు సరికాదు
- నేనూ విజయ్ అభిమానినే అన్న అన్నామలై



కోయంబత్తూరు,ఏప్రిల్11 : సెన్సార్ బోర్డు సమస్యలతో విడుదలలో జాప్యమైన విజయ్ 'జననాయగన్' సినిమా ఇప్పుడు థియేటర్‌కు రాకుండానే ఇంటర్‌నెట్‌లో లీక్ కావడం హాట్‌టాపిక్ అయింది. దీనిపై దక్షిణాది పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సోషల్ మీడియాలో ఘాటుగా స్పందిం చారు. దీనికి తాజాగా రాజకీయ రంగు కూడా పులుముకుంటోంది. ఈ చిత్రం ఆన్‌లై న్‌లో లీక్ కావడం వెనుక కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ పాత్ర ఉందంటూ టీవీకే ఆరోపణలు చేసింది. అయితే ఈ రోపణలను తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై వెంటనే ఖండించారు. ఇవి రాజకీయ దిగజారుడు ఆరోపణలుగా కొట్టివేశారు. 'జననాయగన్' సినిమా లీక్ కావడం చట్టవిరుద్ధమైన చర్య అని, ఈ చిత్రం పైరేటెడ్ వెర్షన్‌కు ప్రజలు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కోయంబ త్తూరులో పార్టీ అభ్యర్థి తరఫు ప్రచారం సాగిస్తున్న అన్నామలై శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఈ వివాదంలోకి బీజేపీని ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. సినిమాల విడుదల, లీక్ వ్యవహారాల్లో పార్టీకి ఎలా ప్రమేయం ఉంటుందని నిలదీశారు. వదంతులు వ్యాప్తి చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వార్థ ప్రయోజనాల కోసం బీజేపీని ఇందులోకి లాగడం సరికాదని చెప్పారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిగా ఉన్న మురుగన్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)పై తన పరపతిని ఉపయోగించి సినిమాను లీక్ చేయించారని ఈనెల 10న టీవీకే నేత ఆధవ్ అర్జున ఆరోపించారు. థియేటర్‌లో విడుదలకు ముందే ఆన్‌లైన్‌లో సినిమా లీక్ అయ్యేందుకు ఆయన ఉదయనిధి స్టాలిన్ సహకారం తీసుకున్నారని అన్నారు. దీనిపై అన్నామలై స్పందిస్తూ, టీవీకే మద్దతుదారులు, నేతలు కొందరు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. సీబీఎఫ్‌సీని బీజేపీ కంట్రోల్ చేయదని, సినిమా ప్రొడక్షన్ విషయంలో కానీ, విడుదల విషయంలో కానీ బీజేపీ ప్రమేయం లేదని స్పష్టంచేశారు. విజయ్ అభిమానులలో తాను కూడా ఉన్నానని, అధికారికంగా సినిమా విడుదల కాగానే థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తానని అన్నామలై చెప్పారు. ఒక సినిమా వెనుక ఎంతోమంది కష్టం, ప్రొడక్షన్ కంపెనీల పెట్టుబడులు వంటివి ఎన్నో ఉంటాయని, ప్రజలు ఆన్‌లైన్‌లో లీక్ అయిన వీడియోలను చూడకుండా వాటికి దూరంగా ఉండాలని కోరారు.

# ఈ సారి వర్షాలు తక్కువే

- జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం



హైదరాబాద్, ఏప్రిల్ 11: ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్- సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళు తున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ÷యోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

## మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి



- పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ

న్యూఢిల్లీ,ఏప్రిల్11 : మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భ ంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించు కున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించు కోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.

## సూళ్లూరుపేట జ్యువెలరీ చోరీ కేసు ఛేదన



### తమిళనాడుకు చెందిన పాత నేరస్తుడి అరెస్ట్

తిరుపతి,ఏప్రిల్11 : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో సంచలనం రేపిన జ్యువలరీ రాబరీ కేసును పోలీసులు ఛేదించారు. తమిళనాడుకు చెందిన అంతర్రాష్ట్ర నేరస్థుడు వేల్మురుగన్ బాబు అలియాస్ పల్సర్ బాబు అరెస్టు కావడం కేసుకు కీలక మలుపు తిరిగింది. మార్చి 14న మధ్యాహ్నం సుమారు 2-30 గంటల సమయంలో శ్రీ వెంకటేశ్వర జ్యువెలరీ షాపులో కస్టమర్ వేషంలో ప్రవేశించిన నిందితుడు సినీ పక్కిలో విధంగా యజమాని వెంకటేశ్వర్లు కళ్ళల్లో కారంపొడి చల్లి 12 బంగారు గొలుసు నందు దోచుకుని పరారయ్యాడు. సుమారు 14 లక్షల విలువైన ఈ ఆభరణాలు క్షణాల్లో మాయం అవడంతో పట్టణంలో కలకలం చెల్లరేగింది. దశాబ్ద కాలంగా నేర జీవితం గడుపుతున్న నిందితుడు తమిళనాడులోనే 24 కేసుల్లో నిందితుడిగా ఉండి అందులో 16 రాబరీలు, 7 దొంగతనాలు, ఒక హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పలు నాన్ బెయిల్ వారింట్ లు పెండింగ్ లో ఉండగా, తిరుపతి జిల్లాలోని పుత్తూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో కూడా శిక్ష అనుభవించాడు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, పర్యవేక్షణలో సూళ్లూరుపేట సి.ఐ.మురళీ కృష్ణ నేతృత్వంలో ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టి, సూళ్లూరుపేట ఎస్సై జి. అజయ్ కుమార్, తడ ఎస్సై కే. కొండప్ప నాయుడు, ఏ.ఎస్.ఐ. పులిచెర్ల శ్రీ కుమార్ రెడ్డి చాకచక్యంగా ఏప్రిల్ 11 ఉదయం సత్యవేడు పట్టణంలో బిఎస్ఎన్ఎల్ సమీపంలోని మెకానికల్ షాపు వద్ద నిందితుని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద నుంచి దొంగలించిన 12 బంగారు గొలుసులు నేరానికి ఉపయోగించిన స్కూటీ స్వాధీనం చేసుకోవడంతో కేసుకు పూర్తి పరిష్కారం లభించింది. నేరం ఎంత చాకచక్యంగా ఏన్నుకొన్న చట్టం కన్నుల నుండి తప్పించుకుపోవడం అసాధ్యం అనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.

## టోల్‌గేట్ వద్ద ప్రమాదం

### కారుపైపడ్డ భారీ కాంక్రీట్ మిక్సర్

విజయవాడ,ఏప్రిల్11 : ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కీసర టోల్‌ప్లాజా వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళుతున్న బీఎండబ్ల్యూ కారు టోల్‌గేట్ దాటుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ కాంక్రీట్ రెడీమిక్సర్ లారీ అదుపుతప్పి కారుపై బోల్తా పడింది. లారీ బరువుకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న ప్రయాణికులు లోపలే మరణించినట్లు సమచారం. ప్రస్తుతం జేసీబీ సహాయంతో లారీని పక్కకు తొలగించి, కారులో చిక్కుకుపోయిన బాధితులను బయటకు తీసేందుకు అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## బిఆర్‌ఎస్‌లోకి వెళ్లి జీవన్‌రెడ్డి తప్పు చేశారు



బిఆర్‌ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# పెళ్లింట తీవ్ర విషాదం

- రోడ్డు ప్రమాదంలో పెళ్లి కొడుకు తండ్రి మృతి

**బలగం టీవి, కామారెడ్డి**

పెళ్లింట విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కుమారుడి తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం శెట్పల్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. రెండ్రోజుల్లో కొడుకు పెళ్లి ఉందనగా.. సరుకుల కోసం వెళ్లిన తండ్రి దుర్గయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అయ్యపల్లి గ్రామం వద్ద అతడి బైక్‌ను లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

# ఇల్లంతకుంట దాబాలాల్లో మద్యం అమ్మకం నిషేధం..

- ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంటలోని దాభాలలో మద్యం అమ్మకాలను నిషేదించాలని మొదటి గ్రామసభలో ఫిర్యాదులు వచ్చినవని,అలాగే రెండవ మహిళా గ్రామసభలో సైతం మహిళలు ఫిర్యాదులు చేయడం తో ఇట్టి అంశముపై గ్రామసభలో చర్చించి దాబాలలో పూర్తి మందు అమ్మడం నిలుపుదల చేయుటకు తీర్మాణించనైనదని ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు తెలిపారు. ఎవరైనా దాభాలలో మందు అమ్మినట్లయితే రూ॥ 10,000/–లు జరిమానా విధించుటకు అలాగే మందు అమ్మగా గుర్తించి తెలిపినవారికి రూ॥ 5,000/–ల పారితోషికము ఇచ్చుటకు ఏకగ్రీవముగా తీర్మాణించనైనదని అయన అన్నారు. దాబాలు ఊరికి 500 మీటర్లు దూరంలో నిర్మించుకొనుటకు తీర్మాణించనైనది. అలాగే బెల్టు షాపుల వారు ఉదయం 9:30 నుండి సాయంత్రం 10:45 గంటల వరకు మాత్రమే అమ్ముకొనుటకు తీర్మాణించనైనదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# టోల్‌గేట్ వద్ద ప్రమాదం

- కారుపైపడ్డ భారీ కాంక్రీట్ మిక్సర్

**బలగం టీవి, విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కీసర టోల్‌ప్లాజా వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళుతున్న బీఎండబ్ల్యూ కారు టోల్‌గేట్ దాటుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ కాంక్రీట్ రెడీమిక్సర్ లారీ అదుపుతప్పి కారుపై బోల్తా పడింది. లారీ బరువుకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న ప్రయాణికులు లోపలే మరణించినట్లు సమాచారం. ప్రస్తుతం జేసీబీ సహాయంతో లారీని పక్కకు తొలగించి, కారులో చిక్కుకుపోయిన బాధితులను బయటకు తీసేందుకు అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# ఈ సారి వర్షాలు తక్కువే

**జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం**

**బలగం టీవి, హైదరాబాద్**

ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్–నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్– సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014–15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్ధవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం

చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# సింగర్ మంగ్లీపై కేసు నమోదు

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రముఖ గాయని మంగ్లీపై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తన వద్ద నుంచి రూ.10 కోట్లు తీసుకుని మోసం చేయడంతో పాటు, డబ్బులు అడిగితే శవం కూడా దొరకకుండా చేస్తానని బెదిరించిందని అడ్వకేట్ సుబ్బారావు శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దాదాపు 150 మందిని ఇదే విధంగా ఆమె మోసం చేసిందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో దర్శకుడు వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడు కూడా భాగస్వాములని పేర్కొన్నారు.తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు బీఎన్ఎస్ 351(2), 352 సెక్షన్ల కింద మంగ్లీ, వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# సూళ్లూరుపేట జ్యువెలరీ చోరీ కేసు ఛేదన

**తమిళనాడుకు చెందిన పాత నేరస్తుడి అరెస్ట్**

**బలగం టీవి, తిరుపతి**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో సంచలనం రేపిన జ్యువలరీ రాబరీ కేసును పోలీసులు ఛేదించారు. తమిళనాడుకు చెందిన అంతర్రాష్ట్ర నేరస్థుడు వేల్మురుగన్ బాబు అలియాస్ పల్సర్ బాబు అరెస్టు కావడం కేసుకు కీలక మలుపు తిరిగింది. మార్చి 14న మధ్యాహ్నం సుమారు 2–30 గంటల సమయంలో శ్రీ వెంకటేశ్వర జ్యువెలరీ షాపులో కస్టమర్ వేషంలో ప్రవేశించిన నిందితుడు సినీ పక్కిలో విధంగా యజమాని వెంకటేశ్వర్లు కళ్ళల్లో కారంపొడి చల్లి 12 బంగారు గొలుసు నందు దోచుకుని పరారయ్యాడు. సుమారు 14 లక్షల విలువైన ఈ ఆభరణాలు క్షణాల్లో మాయం అవడంతో పట్టణంలో కలకలం చెల్లరేగింది. దశాబ్ద కాలంగా నేర జీవితం గడుపుతున్న నిందితుడు తమిళనాడులోనే 24 కేసుల్లో నిందితుడిగా ఉండి అందులో 16 రాబరీలు, 7 దొంగతనాలు, ఒక హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పలు నాన్ బెయిల్ వారింట్ లు పెండింగ్ లో ఉండగా, తిరుపతి జిల్లాలోని పుత్తూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో కూడా శిక్ష అనుభవించాడు.జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, పర్యవేక్షణలో సూళ్లూరుపేట సి.ఐ.మురళీకృష్ణ నేతృత్వంలో ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టి, సూళ్లూరుపేట ఎస్సై జి. అజయ్ కుమార్, తడ ఎస్సై కే. కొండప్ప నాయుడు, ఏ.ఎస్.ఐ. పులిచెర్ల శ్రీ కుమార్ రెడ్డి చాకచక్యంగా ఏప్రిల్ 11 ఉదయం సత్యవేడు పట్టణంలో బిఎస్ఎన్ఎల్ సమీపంలోని మెకానికల్ షాపు వద్ద నిందితుని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద నుంచి దొంగలించిన 12 బంగారు గొలుసులు నేరానికి ఉపయోగించిన స్కూటీ స్వాధీనం చేసుకోవడంతో కేసుకు పూర్తి పరిష్కారం లభించింది. నేరం ఎంత చాకచక్యంగా ఏన్నుకొన్న చట్టం కన్నుల నుండి తప్పించుకుపోవడం అసాధ్యం అనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.



# మహాత్మ జ్యోతిబాపూలే కు భారతరత్న అవార్డు ఇవ్వాలి..

**జ్యోతిబాపూలే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధంకండి..**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో ఘనంగా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

భారతదేశ తొలి సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. తేదీ 11 4 2026 శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ.. అనగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 200 సంవత్సరాల క్రితం అణగారిన వర్గాల కొరకు కుల వివక్షతకు, సమ సమాజం కొరకు, వర్ణ వివక్షతకు, సతి సహగమనంకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని పర్శ హన్మాండ్లు అన్నారు, అనగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యనే ఒక మార్గమని, ఒక పరిష్కారమని భావించి అనేక పాఠశాలలు స్థాపించి విద్యాబోధన చేసి సామాజిక చైతన్యానికి ఆత్మగౌరవానికి పాల్పడ్డ గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని పర్శ హన్మాండ్లు అన్నారు, ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని అనగారిన వర్గాలు, బీసీలు తమ వాటా కొరకు ఉద్యమించాలని జనాభా ప్రతిపాదికన సామాజిక భాగస్వామ్యం కొరకు సామాజిక వాటా కొరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు, చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోట ఇవ్వాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ నాయకులు బచ్చు ప్రసాద్, శివంది దేవేందర్, శ్రీకాంత్, తిరుపతి, ప్రభాకర్, మల్లేశం, రాములు, చిందం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్టాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**బలగం టీవి, హైదరాబాద్**

కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

నియోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్థాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

- అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జనార్
- లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక

**బలగం టీవి, హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్ల కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్ల పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే



సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ

విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, క్షిఖలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ఒఖఐ్గక్ష్మిల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల ఐటీడీఏల బలోపేతం

**ఒకరోజు కార్యశాలలో కేంద్ర డైరెక్టర్ సమీక్ష**

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల బలోపేత చర్యలపై కేంద్ర ప్రభుత్వం, గిరిజన మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యశాల నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి డేకా హాజరయ్యారు.సమావేశంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేస్తూ డా. వి. సముజ్వల, సంచాలకులు, గిరిజన సాంస్కృతిక – శిక్షణా సంస్థ ఈ కార్యశాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి హాజరైన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అధికారులకు స్వాగతంపలికారు. ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, వాటి బలోపేతం, విభిన్న రాష్ట్రాలలో అమలు అవుతున్న విధానాలలో తేడాలు, నిధుల వినియోగ విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఐటీడీఏల ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని భావించారు.

గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు శిక్షణ, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించారు. తెలంగాణ అకాడమీ

ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా యువతకు శిక్షణ అందించడం పై చర్చ జరిగింది. గిరిజన హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, భూమి సమస్యల పరిష్కారం, వలసల నియంత్రణ వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. గిరిజన విద్యా అభివృద్ధిలో భాగంగా స్థానిక భాషలలో ప్రాథమిక విద్య, కెరీర్ గైడెన్స్, మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో 100శాతం ఎస్సెస్సీ ఫలితాలు సాధించిన ఉత్తమ పద్ధతులను ఇతర ప్రాంతాలకు విస్తరించాలని నిర్ణయించారు. అంతేకాక, గిరిజన సహకార సంస్థల ద్వారా పెట్రోల్ బంకులు, ఎల్పీజీ, విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాల ఏర్పాటు, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా జీవనోపాధి కార్యక్రమాల అభివృద్ధిపై చర్చించారు.



# నర్మదాలో 11వేల లీటర్ల పాలు ఒలకబోత

**పర్యావరణవేత్తల ఆందోళన**

**బలగం టీవి, భోపాల్**

మధ్యప్రదేశ్‌లోని సీహోర్ జిల్లా భైరూందా సమీపంలో నర్మదా నది తీరాన నిర్వహించిన ఓ ఆధ్యాత్మిక ఉత్సవం ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. నది స్వచ్ఛతను కాపాడాలని ప్రార్థిస్తూనే, ఏకంగా 11,000 లీటర్ల పాలను నదిలోకి ఒంపడంపై పర్యావరణవేత్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భైరూందా ప్రాంతంలో గత 21 రోజులుగా భారీ ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుక ముగింపు సందర్భంగా నర్మదా నదికి 'దుగ్ధాభిషేకం' నిర్వహించా లని నిర్వాహకులు నిర్ణయించారు. ఇందులో భాగంగా.. ట్యాంకర్ల ద్వారా భక్తులు జయజయ ధ్వానాల మధ్య

సుమారు 11,000 లీటర్ల పాలను నేరుగా నర్మదా నదిలోకి వదిలేశారు. నది స్వచ్ఛంగా ఉండాలని కోరుకుంటూ ఈ అభిషేకం చేశామని వారు చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. నదిని పూజించడం వరకు బాగానే ఉన్నా, పాలను ఈ స్థాయిలో నీటిలో కలపడం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలు నీటిలో కలిగినప్పుడు అవి కుళ్ళిపోయే క్రమంలో నీటిలోని కరిగిన ఆక్సిజన్ వేగంగా తగ్గిపోతుంది. ఇది చేపలు, ఇతర జలచరాల మరణానికి కారణమవుతుంది. అంతేకాదు, పాలలో ఉండే సేంద్రియ పదార్థాల వల్ల నీటిలో హానికరమైన బ్యాక్టీరియా వృద్ధి చెంది, నీరు కలుషితం అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. నదులను పవిత్రంగా భావించడం భారతీయ సంస్కృతిలో భాగమే అయినప్పటికీ, ఆ పవిత్రతను కాపాడే క్రమంలో పర్యావరణానికి నష్టం చేకూర్చడం సరికాదని మేధావులు సూచిస్తున్నారు.

# ఫార్మాస్యూటికల్ హబ్‌గా ఎదిగిన తెలంగాణ

**రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ**

**బలగం టీవి, హైదరాబాద్**



తెలంగాణ దేశంలోనే ప్రముఖ ఫార్మాస్యూటికల్ హబ్‌గా ఎదిగిందనీ, కొవిడ్ సమయంలో హైదరాబాద్ ప్రపంచాన్ని ఆదుకున్నదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ తెలిపారు. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్, ఇంటోక్సికేషన్ సెంటర్‌ను శనివారం మంత్రి ప్రారంభించారు. అనంతరం గాంధీ మెడిక్ కాలేజీ అల్యూమినీ కాలేజీ ఆడిటోరియంలో డ్రగ్స్ వినియోగం, వాటి వల్ల కలుగుతున్న అనర్థాలపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. "డ్రగ్స్ కంట్రోల్, రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే అత్యంత ముఖ్యమైనదనీ, సురక్షితమైన, నాణ్యమైన ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహించడం, మెడిసిన్ దుర్వినియోగాన్ని నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. రాష్ట్రంలో మెడిసిన్, వ్యాక్సిన్, తదితర తయారీ యూనిట్లు 1500, 80 టెస్టింగ్ సెంటర్లు, 50వేలకు పైగా మెడికల్ షాపులు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో తయారయ్యే మందులు, వ్యాక్సిన్లు ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్నాయని చెప్పారు. కోవిడ్ సమయంలో కీలక ఔషధాలు, వ్యాక్సిన్లు సరఫరా చేసి హైదరాబాద్ ప్రపంచాన్ని ఆదుకున్నదని గుర్తు చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచం విశ్వసనీయ వైద్య సేవలుందించే కేంద్రంగా, ఫార్మా హబ్‌గా గుర్తించిందని తెలిపారు. నకిలీ మందులు, నాసిరకం ఔషధాలు, మత్తు మందుల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులర్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహిస్తున్నామనీ, గడిచిన రెండున్నరేండ్లలో 50 వేలకుపైగా తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యువతలో డ్రగ్ దుర్వినియోగం పెరుగుతున్నదనీ, ఇది సామాజిక సమస్యగా కాకుండా ఆరోగ్య సమస్యగా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35 ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్‌లో డీ–అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్లు, స్పెషల్ ఇన్‌టోక్సికేషణ్ కేర్ యూనిట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్క్రీనింగ్, ట్రీట్మెంట్, కౌన్సెలింగ్, ఫాలోఅప్ సేవల ందిస్తున్నామని చెప్పారు. ఇటీవలే ఎర్రగడ్డలోని మెంటల్ హెల్త్ ఇనిస్టిట్యూట్‌లో డీ–అడిక్షన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించామని తెలిపారు. డ్రగ్ నేరాలపై కట్టుదిట్టమైన చర్యల కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. యువత మెడిసిన్‌ను మత్తు పదార్థాలుగా వాడుతోందనీ, దీన్ని అరికట్టడంలో, మందుల సరైన వినియోగంలో ఫార్మాసిస్టుల పాత్ర చాలా కీలకం అనీ, బాధ్యతాయుతంగా మందులు ఇవ్వడం ద్వారా దుర్వినియోగాన్ని తగ్గించవచ్చు అని తెలిపారు. 'యాంటీ మైక్రోబైల్ రెసిస్‌టెన్సీ' అనేది ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఆరోగ్య సమస్యగా మారుతోందన్నారు. క్యూఆర్ కోడ్ వెరిఫికేషన్, ఆన్‌లైన్ ఫార్మసీ మానిటరింగ్ ద్వారా పారదర్శకత పెంచుతున్నామని తెలిపారు. 'ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్' అనే సూత్రంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.



# వృత్తిపై మమకారం.. కళపై ప్రాణం..

## రజత, స్వర్ణ తీగలతో అద్భుత సృష్టి..

- **పట్టుదారానికి పసిడి అద్దిన వైనం..లోకాన్ని అబ్బురపరుస్తున్న సిరిసిల్ల చీర..**
- **నల్ల విజయ్ మగ్గంపై అపురూప కళాఖండం**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

సిరిసిల్ల నేతన్నల వేళ్లు కదిలితే చాలు.. అగ్గిపెట్టెలో పట్టే చీరలైనా, ఆభరణాలను తలదన్నే వస్త్రాలైనా సాక్షాత్కరించాల్సిందే. సిరిసిల్ల నేతన్నల వేలిముద్రల్లో ఉన్న మంత్రదండం మరోసారి అద్భుతాన్ని ఆవిష్కరించింది. గగ్గోలు పెట్టే యంత్రాల హోరులో కాకుండా, గుండె చప్పుడే లయగా సాగే మగ్గంపై ఒక అపురూప కళాఖండం రూపుదిద్దుకుంది. 'చేనేత కళారత్న' నల్ల విజయ్ మరో అద్భుత ఆవిష్కరణ చేశారు. కేవలం రెండు గ్రాముల బంగారం, రెండు గ్రాముల వెండితో ఐదున్నర మీటర్ల అపురూప సౌందర్యాన్ని మగ్గంపై ఆవిష్కరించినారు.

హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త చెన్నారావు అభీష్టం మేరకు, చేనేత కళపై ఉన్న మక్కువతో విజయ్ ఈ సాహసోపేత ప్రయోగానికి పూనుకున్నారు. సుమారు 25 రోజుల పాటు రేయింబవళ్లు శ్రమించి, శ్వాసను సైతం బిగబట్టి అత్యంత సున్నితమైన బంగారు, వెండి తీగలను దారపు పోగులతో మేళవించారు. 48 ఇంచుల వెడల్పుతో నేసిన ఈ చీర అంచున విరిసిన స్వర్ణ పుష్పాలు చూస్తుంటే.. అది వస్త్రం కాదు, చేనేత కళాకారుడు తన నైపుణ్యంతో రాసిన కావ్యంలా అనిపిస్తోంది. అత్యంత సున్నితమైన స్వర్ణ, రజత తీగలను దారంతో కలిపి అత్యంత నైపుణ్యంతో నేయడం ఈ చీర ప్రత్యేకత.? ఈ కళాఖండాన్ని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆవిష్కరించినారు.

ఈ సందర్భంగా నల్ల విజయ్ మాట్లాడుతూ.. తనకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న ప్రయోగాలు చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. సుమారు 85 వేల రూపాయల వ్యయంతో తయారైన ఈ చీర, సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం ఖండాంతరాలను దాటిన వైనానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. అగ్గిపెట్టెలో పట్టే చీర నుంచి ఆకర్షణీయమైన వస్త్రాల వరకు సిరిసిల్ల హస్తకళా వైభవం నేడు మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.

# జిల్లాలో కుష్టు వ్యాధి నియంత్రణపై స్టేట్ టీమ్ సమీక్ష..

- **ప్రారంభ దశలో గుర్తింపు కీలకం అని అవగాహన**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



శుక్రవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో స్టేట్ లెప్రసీ అబ్జర్వర్ శాంపుల్ సర్వే కం అసెస్‌మెంట్ టీమ్ జిల్లాలో పర్యటించింది. ఈ బృందానికి డాక్టర్ రాజు (సీనియర్ మెడికల్ ఆఫీసర్ కం సివిల్ సర్జన్) నాయకత్వం వహించగా, సభ్యులుగా వెంకటేశ్వర చారి, సకల రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఖాజ నగర్ మరియు ఏబీ నగర్ ప్రాంతాలను సందర్శించారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు సకాలంలో మందులు అందుతున్నాయా లేదా అనే అంశంపై సమీక్ష నిర్వహించి, నమోదైన కేసులను ధృవీకరించారు. అలాగే ఆన్‌హ్యాండ్ కేసులను పరిశీలించి, సంబంధిత రిపోర్టులు మరియు రికార్డులను పరిశీలించారు. పర్యటనలో భాగంగా ప్రజలకు కుష్టు వ్యాధి పై అవగాహన కల్పిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం అమలు విధానంపై మార్గదర్శకాలు అందించారు. ఐవీఎఉ కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీకి ఈ ప్రోగ్రామ్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని, ఆశా వర్కర్లు ఇంటింటి సర్వే ద్వారా అనుమానితులను గుర్తించి వెంటనే ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని సూచించారు. డాక్టర్లు తక్షణ చికిత్స ప్రారంభిస్తే బాధితులతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, డిపిఎంఓ దేవి సింగ్, అలాగే వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, కుష్టు వ్యాధి నోడల్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# సిరిసిల్లలో ఘనంగా "కేసీఆర్ కప్--2026" క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "కేసీఆర్ కప్--2026" క్రికెట్ టోర్నమెంట్ సిరిసిల్ల పట్టణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో భాగంగా మున్సిపల్ వార్డుల వారీగా పాల్గొనే క్రికెట్ జట్లను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు డ్రా తీసి ప్రకటించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహణ ప్రణాళికను వెల్లడిస్తూ కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ యువతను ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి, వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, శాసనసభ్యులు కేటీఆర్ ఆలోచనల మేరకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యువత ఈ టోర్నమెంట్‌లో చురుకుగా పాల్గొని క్రీడారంగంలో తమ ప్రతిభను ప్రదర్శించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, అన్ని వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహిళా ప్రజా ప్రతినిధులను అవమానిస్తున్న కే కే మహేందర్ రెడ్డి

- **బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రోటోకాల్ నిబంధనలను కాలరాస్తూ, మహిళా ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి వరుసగా అవమానపరుస్తున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పదిర గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాల మణెమ్మ కి కనీస సమాచారం ఇవ్వకుండా, ప్రభుత్వ పథకాలను పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ పంపిణీ జరుగుతున్నవి ప్రభుత్వ ప్రొసీడింగులా లేక కాంగ్రెస్ పార్టీ సొంత ప్రొసీడింగులా అని కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వెంకటాపూర్ గ్రామంలో కూడా ఇదే విధంగా బీసీ మహిళా సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించడం కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనమని అన్నారు. సిరిసిల్ల ప్రజలు వరుసగా నాలుగు సార్లు ఓడించినప్పటికీ, ఏ అధికారిక హోదా లేని వ్యక్తి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టి, అనధికార వ్యక్తులు పెత్తనం చేయడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమని అన్నారు.? ముఖ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా ప్రజా ప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. గ్రామాల్లో అధికారిక కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు స్థానిక సర్పంచ్‌ల ఉనికిని విస్మరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మహిళా ప్రజా ప్రతినిధుల పట్ల కాంగ్రెస్ నాయకులు తమ తీరును మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించారు.

# డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి..

- **కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



డ్రగ్స్ తో కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు వైద్యులు, వైద్య విద్యార్థులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల పరిధిలోని వైద్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని, ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, నిర్దేశిత గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని అన్నారు . హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేస్తున్నారని వివరించారు. యోగా తో ఉపయోగాలు తెలియజేసేందుకు సిరిసిల్లలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. వైద్యుల సలహా సూచనలకు అందరూ ఎంతో విలువ ఇస్తారని, ప్రతి డాక్టర్ తమ వద్దకు వచ్చే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని, వైద్య విద్యార్థులు యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలు, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత మంచి అలవాట్లు, ఆహారంపై శ్రద్ధ భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను సన్మానించారు.

**వైద్య కళాశాల పనులు గడువులోగా పూర్తి చేయాలి..**

వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య కళాశాల భవనం, బాలుర, బాలిక హాస్టళ్లు, మెస్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ సంతోష్ కుమార్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు వేగవంతం..



- **సభ స్థలాన్ని పరిశీలించిన కొప్పుల ఈశ్వర్**

**బలగం టీవీ, జగిత్యాల:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. సభ నిర్వహణకు అనువైన ప్రదేశంగా మోతె రోడ్డు పక్కన గల స్థలాన్ని మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. గత రెండేళ్లలో రాష్ట్ర పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటిని కూడా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. జగిత్యాల సభ ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశం ఇస్తామని తెలిపారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాలలో నిర్వహించనున్న ఈ సభను భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, దాదాపు లక్ష మందితో సభ విజయవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, లోక బాపురెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీల వాటా కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి..

- **మహాత్మ జ్యోతిబాపూలేకు 'భారతరత్న' ప్రకటించాలి..**
- **ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్ష హన్మాండ్లు**

**బలగం టీవీ, గంభీరావుపేట:**



దేశ జనాభాలో సగభాగంగా ఉన్న వెనుకబడిన తరగతులకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని, తమ వాటా కోసం బీసీలు మరో చారిత్రాత్మక ఉద్యమానికి సిద్ధం కావాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్ష హన్మాండ్లు పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శత్రబోయిన లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత నిర్వహించిన జ్యోతిబాపూలే 199వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్ష హన్మాండ్లు హాజరయ్యారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.

అనంతరం పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బీసీలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశ జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని, జనాభా దామాషా ప్రకారం వాటా దక్కే వరకు పోరాటాలు కొనసాగించాలని కోరారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ఖచ్చితంగా సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు.భారతదేశ తొలి సంఘసంస్కర్తగా, సామాజిక న్యాయ పితామహుడిగా పూలే చేసిన సేవలు అనన్యసామాన్యమని, కుల వివక్షపై, అస్పృశ్యతపై పోరాడి, విద్యా విప్లవానికి నాంది పలికిన పూలేకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న' ప్రకటించి గౌరవించాలని డిమాండ్ చేశారు. నాడు ఎన్నో అవమానాలు, దాడులు ఎదురైనా వెనకడుగు వేయకుండా మహిళల కోసం పాఠశాలలు స్థాపించిన గొప్ప చరిత్ర పూలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, గోరింటాల గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# పెండింగ్ బిల్లులతో కుదేలైన పాఠశాలలు




- **బీఆర్ఎస్ నేత, కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్**

**బలగం టీవీ, హైదరాబాద్:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూముల చుట్టూ, పేద వర్గాల చుట్టే తిరుగుతున్నాడు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చడమే సరిపోతుంది.కేసీఆర్ పైన కోపంతో రేవంత్ రెడ్డి విద్యాను నిర్వీర్యం చేస్తున్నాడు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో చదివే 34 వేల మంది విద్యార్థుల జీవితాన్ని ఈ ప్రభుత్వం రోడ్డున పడేస్తుంది. బెస్ట్ అవేబుల్ స్కూల్స్ విధానం తప్పించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల గురుకుల పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గురుకులాలు అద్భుతంగా ఉన్నాయి. నేనే స్వయంగా 700 మంది పిల్లలకు గురుకుల పాఠశాలలో చదివేందుకు లెటర్ ఇచ్చాను. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 240 ఉన్నాయి, 218 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి. స్కూల్స్ నడపలేక పోతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. ఆకునూరి మురళి చెప్పిన అంశాలను పక్కగా ఈ ప్రభుత్వం అమలు చేసేలా కనిపిస్తుంది.గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు చనిపోతుంటే ఒక్క విద్యార్థి పైన ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి పెండింగ్ బిల్లు విడుదల చేయకుండనే చేసినట్లు పాలాభిషేకం చేశారు. పేదల జీవితాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది. ఆదిలాబాద్, తొర్రూరు, నల్గొండలో ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి పెండింగ్ బిల్లులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్ బిల్లులు రాకపోవడంతో ఒక ప్రధానోపాధ్యాయుడుకి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని తెలిపారు.

విద్యా పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పబ్లిక్ స్కూల్స్ లో అడ్మిషన్ ప్రారంభం కాలేదు.పేదల భవిష్యత్ అద్భుతంగా తీర్చిదిద్దుతా అని విద్యా శాఖ ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని, ఏ ఒక్క రోజు విద్యా శాఖ పై సమీక్ష చెయ్యలేదు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరిట గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారు. కన్న తల్లికి అన్నం పెట్టనోడు, చిన్నమ్మకి బంగారు గాజులు తెస్తా అన్నట్లు రేవంత్ రెడ్డి తీరు ఉంది. 78 సార్లు ఢిల్లీకి విమానయాన ప్రయాణం చేస్తున్న ముఖ్యమంత్రి, విద్యా శాఖ పై ఒక్క రివ్యూ చెయ్యలేదు. ఈ రాష్ట్రంలో కలెక్షన్స్, ను పక్క రాష్ట్రాల్లో ఎలెక్షన్స్ లా రేవంత్ రెడ్డి పాలన ఉంది.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ప్రభుత్వ విధానాలు మారకపోతే రాబోయే రోజుల్లో సచివాలయం ముట్టడి చేస్తాం. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వల్ల పేద వర్గాల విద్యార్థులు ఉన్నత స్థాయి ఎదిగారు, ఆకునూరీ మురళికి విజ్ఞత లేకుండా పోతుందని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ లో టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు రామచంద్ర నాయక్, వాల్యానాయక్, పార్టీ నేతలు గోసుల శ్రీనివాస్ యాదవ్, కొమ్ముల నరేందర్, కీర్తిలత గౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా కూరగాయల కొమురయ్య నియామకం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వేములవాడకు చెందిన సీనియర్ నాయకుడు కూరగాయల కొమురయ్య నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, దీర్ఘకాల సేవలను గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతను ఆయనకు అప్పగించింది. సామాన్య ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజానాయకుడిగా గుర్తింపు పొందిన కొమురయ్యకు జిల్లా స్థాయి పదవి లభించడం పట్ల వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందిస్తూ, ఆయన నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కూరగాయల కొమురయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు పార్టీ ఉన్నత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



# ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దొంగల హల్చల్..




- **ఎస్‌బీఐ ఏటీఎం మిషన్ మాయం**
- **పోలీస్ స్టేషన్ కు కూత పెట్టు దూరంలో ఘటన**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏటీఎం చోరీ ఘటన చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఏటీఎంను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. దుండగులు ఏటీఎం కేంద్రంలోకి చొరబడి, నగదు దోచుకోవడమే కాకుండా ఏటీఎం మెషిన్‌ను పూర్తిగా వాహనంలో ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఈ ఘటన ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది.

ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ మహేష్ బిగితే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. భద్రతా లోపాలపై ఆరా తీసిన ఆయన, నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ నిపుణులు సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరిస్తున్నారు. ఏటీఎం పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. దుండగులు వాడిన వాహనం, వారి కదలికలపై కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఈ తరహా భారీ చోరీ జరగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. భద్రతా వ్యవస్థపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అక్కపల్లి శివార్లలో దొరికిన ఎస్బీఐ ఏటీఎం మిషన్..

**దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు...**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి జరిగిన ఏటీఎం చోరీ ఉదంతం కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు ఎస్బీఐ ఏటీఎం మిషన్‌ను పెకలించి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే, నిందితులు మిషన్‌లోని నగదుతో కూడిన లాకర్‌ను మాయం చేసి, మిగిలిన మిషన్ బాడీని అక్కపల్లి గ్రామ శివార్లలోని బుగ్గరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే రహదారి పక్కన పడేసి వెళ్లాగా స్థానికులు గమనించి సమాచారం అందించడంతో ఎస్పీ మహేష్ బిగితే, సీఐ వెంకటేష్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు.



# డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. అలాగే డెడికేటెడ్ సెమీ ఐసీయూ వార్డును ప్రారంభించి.. అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ లో ప్రారంభించామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**కోర్టు నిర్మాణ పనుల పరిశీలన**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీసి,ఆర్ అండ్ బీ అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్ ఎంఓ డాక్టర్ సంతోష్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, ఆర్ అండ్ బీ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే మెడికల్ షాపుల లైసెన్సులు రద్దు..

- **జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ రజిత**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా గర్భస్రావ మాత్రలు విక్రయిస్తే ఔషధ నియంత్రణ చట్టం ప్రకారం సదరు మెడికల్ షాపుల లైసెన్సులను తక్షణమే రద్దు చేసి, షాపులను సీజ్ చేస్తామని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ రజిత హెచ్చరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని కెమిస్ట్రీ భవనంలో ఔషధ నియంత్రణ మరియు పంపిణీపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత అధ్యక్షతన, అడిషనల్ డైరెక్టర్ (ఔషధ నియంత్రణ) రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో జిల్లాలోని మెడికల్ షాపుల యజమానులు, ఫార్మసిస్టులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.?

ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ రజిత మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. మత్తు కలిగించే మందులు, నిద్ర మాత్రలను డాక్టర్ల సిఫార్సు లేకుండా అమ్మడం చట్టరీత్యా నేరమని అన్నారు. సొంత వైద్యం ప్రాణాంతకమని,డాక్టర్ సలహా లేకుండా పెయిన్ కిల్లర్స్, నిద్ర మాత్రలు వాడటం వల్ల కాలేయం, మూత్రపిండాలు చెడిపోయే ప్రమాదం ఉందని, అలాగే మానసిక సమస్యలు తలెత్తుతాయని




హెచ్చరించారు. చిన్నపిల్లలకు మందులు అందుబాటులో లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

# నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయం




- **మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్**

**బలగం టీవీ, హైదరాబాద్:**

మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన అధికారులకు కీలక పదవులు ఇవ్వడం ద్వారా తెలంగాణ అధికారులను అవమానిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్సయిజ్ శాఖలో ఇటీవల నియమితుడైన కమిషనర్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఆయన ప్రవర్తన వల్ల తెలంగాణ అధికారుల ఆరోగ్యం దెబ్బతింటోందని అన్నారు. ఆ అధికారి తిట్ల కారణంగా కొంతమంది ఉద్యోగులు గుండెపోటులకు గురవుతున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై కులం పేరుతో దూషణలు చేస్తున్నారని ఆరోపించారు. సోమిరెడ్డి అనే సీనియర్ అధికారి ఆ అధికారి ప్రవర్తనను తట్టుకోలేక కుప్పకూలి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. అలాగే రిజ్వీ అనే అధికారి ప్రభుత్వ ఒత్తిళ్ల కారణంగా బలవంతంగా పదవీవిరమణ తీసుకున్నారని పేర్కొన్నారు.

కూకట్‌పల్లిలో ఒక వైన్ షాప్‌లో ఆంధ్రా మద్యం లభించడం పై ప్రశ్నలు లేవనెత్తుతూ, దానిపై జరిపిన చర్యల్లో అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో భారీ లంచాలు తీసుకుని, ఆ డబ్బులు నేరుగా మంత్రి ఓఎస్డీకి చేరాయని పేర్కొన్నారు. ఎక్సయిజ్ శాఖలో అవినీతి, అన్యాయ బదిలీలు జరుగుతున్నాయని, ఏసీబీ చిన్న ఉద్యోగులపై మాత్రమే చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. తెలంగాణ ఉద్యోగులపై ఆంధ్రా అధికారుల వైఖరి మారకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఎక్సయిజ్ కమిషనర్ హరి కిరణ్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఆయన నియామకానికి సంబంధించిన వివరాలను లోతుగా పరిశీలిస్తామని తెలిపారు. సోమిరెడ్డికి ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు పల్లె రవికుమార్, వాల్యా నాయక్, రామచంద్ర నాయక్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా పూలే అంబేద్కర్ రైట్స్ ఫోరం ప్రారంభం

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**

సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో మహాత్మ పూలే జయంతి సందర్భంగా రాచర్ల బొప్పాపూర్ వేదికగా, ప్రముఖ పూలే అంబేద్కర్ వాది మారుపాక హరీష్ నేతృత్వంలో పూలే అంబేద్కర్ వాదుల సమక్షంలో, సామాజిక సమానత్వం, విద్యా చైతన్యం, హక్కుల సంఘటన, న్యాయపోరాటం, మహనీయుల ఆశయ సాధన కోసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల లోని వివిధ గ్రామాలకు చెందిన పూలే అంబేద్కర్ వాదులు పాల్గొని 'పూలే అంబేద్కర్రైట్స్ ఫోరం రాజన్న సిరిసిల్ల' ను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో నీరటి భాను, పండుగ సత్యం, మారుపాక నారాయణ, సత్యం, దేవయ్య, బాలపోచయ్య, సురేష్, ప్రకాష్, అజయ్, మిడిదొడ్డి ఎల్లయ్య, అనిల్, సంజయ్, అందె ఈశ్వర్, బాబు, దాసరి దేవచంద్రం, గొట్టి ముక్కుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# సిరిసిల్లలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు..

**పట్టణ అధ్యక్షుడిగా అరుకాల రమేష్ నియామకం**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతమే లక్ష్యంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఎస్పీ మాజీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ సమక్షంలో వీరంతా అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న మరియు జిల్లా ఇన్‌చార్జ్ రజిని యాదవ్ సూచనల మేరకు, అరుకాల రమేష్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ప్రకటించారు.?

ఈ సందర్భంగా దండు వినోద్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని అన్నారు . అన్ని పార్టీలలో ఉన్న బీసీ బిడ్డలు తమ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరడం ఆనందదాయకమని పేర్కొన్నారు.?తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన వారిలో బీఎస్పీ సిరిసిల్ల పట్టణ మాజీ అధ్యక్షులు అరుకాల రమేష్, ఉపాధ్యక్షులు గుంటుక రమేష్, శెట్టిపల్లి నరేందర్, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఖజానాదారు




కొంపెల్లి తిరుపతితో పాటు గాలి శ్రీనివాస్, కుసుమ శ్రీనివాస్, గుల్లపల్లి గణేష్ తదితరులు ఉన్నారు.

# అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి..

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, వేములవాడ:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా, శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఇంచార్జి ఈవో అంజనారెడ్డి, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు..

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**బలగం టీవీ, వేములవాడ:**

క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, అవి యువతలో క్రమశిక్షణ, పట్టుదల మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలంలో 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నీని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో యువత మానసిక ఒత్తిడిని అధిగమించి, శారీరక ధారుడ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఒక అద్భుతమైన వేదిక అని అన్నారు. 2001లో కేసీఆర్ తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చడానికి ఏవిధమైన సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీని స్థాపించారో, యువత కూడా అదే పట్టుదలతో తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ 25 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో ఈ టోర్నీని నిర్వహిస్తున్నమని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. మైదానంలో ప్రదర్శించే క్రీడా స్ఫూర్తి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి తోడ్పడుతుందని అన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి రవి మాట్లాడుతూ.. ఈ టోర్నీలో పాల్గొంటున్న 8 జట్లకు మెరుగైన వసతులు కల్పించామని, విజేతలకు తగిన బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్ సి రావు, సంకేపెల్లి సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్, రుద్రవరం సర్పంచ్ ఉరడి సునీత రాజిరెడ్డి, చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్, చింతలఠాణ సర్పంచ్ కుమార్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి..

**బెవరేజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్**

**బలగం టీవీ, హైదరాబాద్:**

ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులపై, ఉద్యోగులపై చేస్తున్న దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం సోమిరెడ్డి డిప్యూటీ కమిషనర్ పై అనుచితంగా ప్రవర్తించిన కమిషనర్ పై కేసు నమోదు చేయాలి. మానసిక ఒత్తిడికి లోనై ఆసుపత్రి లో చేరిన సోమిరెడ్డికి ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కమిషనర్ దే, నిజాయితీ అధికారుల పట్ల బాధ్యత తో విధులు నిర్వర్తించే సోమిరెడ్డి పై ఇలా వ్యవహరించడం సరికాదు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం అమానుషం 15 ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగులను ఎలాంటి కారణం లేకుండా తొలగించడం సరి కాదు వెంటనే ఉద్యోగుల తొలిగింపు ఆపాలి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి సమగ్ర విచారణ జరపాలని తెలిపారు.





## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. సంఘసంస్కర్తగా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశంలోనే మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నిరూపించారని, సమాజంలో నెలకొన్న వివక్షను రూపుమాపేందుకు పూలే దంపతులు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ, వెనుకడుగు వేయకుండా విద్యకు బలమైన పునాది వేసి సమాజాన్ని చైతన్యవంతం చేశారని అన్నారు.?ముఖ్యంగా భారతదేశంలో మహిళల విద్యాభివృద్ధికి మార్గం చూపిన మహోన్నత వ్యక్తి పూలే అని, ఆయన ఆశయాలను సాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం పూలే ఆశయాల స్ఫూర్తితోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు అందించారని అన్నారు. ప్రస్తుత తరం విద్యార్థులు, యువత పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు ఎస్.కె అప్రోచ్, ఎండి సమీర్, లింగంపల్లి అబ్బి, ప్రశాంత్, సత్యనారాయణ రాజు, ముజ్జు, రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొని పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో ఓటమి



**బలగం టీవీ, చండీఘర్**

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు రెండో ఓటమి ఎదురైంది. బ్యాటర్లు మెరిసినా.. బౌలర్ల వైఫల్యం హైదరాబాద్ జట్టును ముంచింది. ముల్లన్‌పూర్‌లో ఆరెంజ్ ఆర్మీ నిర్దేశిరచిన 220 పరుగలు ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. పోటా పోటీగా బౌండరీలు బాదిన ప్రియాన్ష్ ఆర్య(57), ప్రభ్‌సిమ్రన్ సింగ్(51) లక్ష్యాన్ని కరిగించగా.. శివాంగ్ కుమార్(3–33) వరుస వికెట్లతో ఆశలు రేపాడు. కానీ, నేనున్నాగా అంటూ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన శ్రేయాస్ అయ్యర్(69 నాటౌట్) మరో ఓవర్ ఉండగానే పంజాబ్‌ను గెలిపించాడు. భారీ స్కోర్ కొట్టినా సరే పసలేని బౌలింగ్ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వరసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. ముల్లన్‌పూర్‌లో అభిషేక్ శర్మ(74 28 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసంతో పంజాబ్ కింగ్స్‌కు 220 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిరచిన ఆరెంజ్ ఆర్మీ.. పవర్ ప్లేలోనే దండిగా రన్స్ ఇచ్చుకుంది.

# సీఎస్‌కేకు తొలి విజయం

- **శాంసన్ శతకం, ఓవర్టన్ బౌలింగ్‌తో**

**ఢిల్లీపై 23 పరుగుల తేడాతో గెలుపు**

**బలగం టీవీ, చెన్నై**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ఎట్టకేలకు తొలి విజయాన్ని నమోదు చేసింది. వరుసగా మూడు పరాజయాల అనంతరం శనివారం చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 23 పరుగుల తేడాతో విజయం సాధించింది.

ముందుగా బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. సంజూ శాంసన్ అద్భుత ప్రదర్శనతో 56 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్స్‌లతో అజేయంగా 115 పరుగులు చేసి శతకం నమోదు చేశాడు. ఆయుష్ మాత్రే 36 బంతుల్లో 59 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించి మంచి సహకారం అందించాడు.

తరువాత లక్ష్య ఛేదనకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌటైంది. ట్రిస్టన్ స్టబ్స్ 38 బంతుల్లో 60 పరుగులతో పోరాడగా, పాతుమ్ నిస్సంక 41 పరుగులతో రాణించాడు. అయినప్పటికీ జట్టు విజయానికి చేరువ కాలేకపోయింది. సీఎస్‌కే బౌలర్లలో జెమీ ఓవర్టన్ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. అన్షుల్ కంబోజ్ 3 వికెట్లు పడగొట్టగా, ఖలీల్ అహ్మద్, గుర్జప్‌నీత్ సింగ్, నూర్ అహ్మద్ తలో వికెట్ సాధించారు.



213 పరుగుల లక్ష్యాన్ని ఛేధించే క్రమంలో ఢిల్లీ మంచి ఆరంభం చేసినప్పటికీ, ఓవర్టన్ కీలక సమయంలో వరుస వికెట్లు తీసి మ్యాచ్‌ను సీఎస్‌కే వైపు తిప్పాడు. ముఖ్యంగా డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ వికెట్లు పడగొట్టడం మ్యాచ్‌కు కీలక మలుపుగా మారింది. ఈ విజయంతో సీఎస్‌కే ఖాతా తెరవగా, ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇది వరుసగా రెండో పరాజయం అయింది.

# ఆసియన్ బ్యాడ్మింటన్‌లో ఆయుశ్ శెట్టి సంచలనం



**బలగం టీవీ, న్యూఢిల్లీ**

భారత బ్యాడ్మింటన్‌లో చారిత్రాత్మక విజయం నమోదైంది. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి సంచలనం సృష్టించాడు. సెమీస్‌లో ప్రపంచ నంబర్ వన్, డిఫెండింగ్ ఛాంపియన్ కున్లావుత్ వితిద్సర్న్(థాయ్‌లాండ్)ను ఓడించి ఆయుశ్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తొలి సెట్‌ను 10–21తో కోల్పోయినప్పటికీ పట్టువదలకుండా పోరాడి గెలిచాడు. హోరాహోరీగా సాగిన పోరులో 10–21, 21–19, 21–17 తేడాతో ఆయుశ్ విజేతగా నిలిచాడు. కేవలం మూడు సెట్లు మాత్రమే ఉండే సెమీస్‌లో తొలి మ్యాచ్‌లోనే ఓడాడు ఆయుష్. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అద్భుతం చేశాడు. వరుసగా రెండు సెట్లలో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆయుశ్ షెట్టి ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా తొలిసారి భారత్ తరపున ఫైనల్‌కు చేరారు. ఒకవేళ ఫైనల్‌లోనూ గెలిచి స్వర్ణం సాధిస్తే ఆయుష్.. తొలి భారత షట్లర్‌గా రికార్డు సృష్టిస్తాడు.

# జలమండలిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**బలగం టీవీ, హైదరాబాద్**

మహాత్మా జ్యోతిరావు పులే జయంతి వేడుకలు ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్ హాజరయ్యారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ... వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, వారికి విద్యను అందించడం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాంతం కషి చేశారన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ జ్యోతి రావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివద్ధికి కషి చేయాలని పిలుపునిచ్చారు. అదే జ్యోతిరావు పూలేకు అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్లు వినోద్ భార్గవ, నారాయణ, శ్రీనివాస రెడ్డి, సీజీఎం ప్రభు, బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు జయరాజ్, రామరాజు, నాయకులు సాయికిరణ్ గౌడ్, నర్సింగ్ రావు జలమండలి కార్మిక నాయకులు రాజ్ రెడ్డి, రాంబాబు యాదవ్, ఇతర నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## మాచర్లలో ఏఎస్సై సస్పెన్షన్

**బలగం టీవీ, పల్నాడు**

పల్నాడు జిల్లా మాచర్లలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సైపై పోలీసు శాఖ సస్పెన్షన్ చర్యలు తీసుకుంది. ప్రేమ జంటలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం, మహిళలను వేధించడం వంటి ఆరోపణలు నిరూపితమవడంతో ఏఎస్సై శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల ప్రకారం, మాచర్ల నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలకు వచ్చే ప్రేమికులు, కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని శ్రీనివాస్ అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. వారి ఏకాంత క్షణాలను వీడియోలు తీసి బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసేవాడని పోలీసులు వెల్లడించారు. అదే విధంగా, యువతులను బెదిరించి వ్యక్తిగతంగా వేధింపులకు పాల్పడినట్లు కూడా తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ అకృత్యాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. దీనిపై వెంటనే స్పందించిన పోలీసు శాఖ విచారణ చేపట్టి ఆరోపణలు నిజమని నిర్ధారించడంతో, సంబంధిత అధికారిపై సస్పెన్షన్ చర్యలు తీసుకుంది.

# మహిళలు నాయకులుగా ఎదగాలి




- **తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా**
- **మహిళల నాయకత్వ వికాసంపై బేగంపేటలో 'ఎమర్జ్' సమ్మిట్**

**బలగం టీవీ, హైదరాబాద్**

మహిళలు నాయకత్వ స్థానాల్లోకి రావడం ద్వారా సమగ్ర అభివద్ధి సాధ్యమవుతుందనీ, మహిళలు అభివద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములుగానే కాకుండా నాయకత్వ స్థానాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా గారు పేర్కొన్నారు. 'హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్' 2025–26 సంవత్సరానికి 'మేనేజ్‌మెంట్ ఇన్ ఏఐ ఎరా' అనే థీమ్‌తో పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) ఆధ్వర్యంలో ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) అనుసంధానంతో నారీ శక్తి గురించి 'ఎమర్జ్' పేరిట బేగంపేట్‌లోని హోటల్ టూరిజం ప్లాజాలో శనివారం భారీ సదస్సు నిర్వహించారు. 'వుమెన్ డెవలప్‌మెంట్ నుంచి వుమెన్– లీడ్ డెవలప్‌మెంట్' అనే థీమ్‌తో నిర్వహించారు. ఈ సదస్సులో కత్రిమ మేధస్సు (ఏఐ), విధానాలు (పాలసీ), పారిశ్రామిక రంగం (ఎంట్రప్రెన్యూర్‌షిప్), నాయకత్వం (లీడర్‌షిప్), ఆరోగ్యం (వెల్‌నెస్) వంటి అంశాలపై నిపుణులు విస్తతంగా చర్చించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన వక్తలు సదస్సులో పాల్గొని తమ ఆలోచనలు పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్యా మిశ్రా మాట్లాడుతూ.. 'వుమెన్ డెవలప్‌మెంట్' అంటే మహిళల భాగస్వామ్యం మాత్రమే కాదు.. మహిళలు కార్యక్రమాల్లో పాల్గొనేవారుగానే కాకుండా, లీడర్‌షిప్ పొజీషన్లలోకి వచ్చి కార్పొరేట్ వ్యవస్థలో గానీ, వ్యాపార రంగంలో గానీ ముందుకు రావాలని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆల్వాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే ప్రస్తుతం మహిళల ప్రాతినిధ్యం అన్ని రంగాల్లో పెరుగుతుండగా, కొత్త తరం మరింత ఉత్సాహంతో ముందుకు వస్తోందన్నారు. ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, స్టార్టప్‌లలో మహిళలు విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. దేశంలో ఈ దిశగా తెలంగాణ ముందంజలో ఉందనీ, ఇలాంటి సదస్సులు మహిళలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం కామినేని ఆస్పత్రుల సీవోవో గాయత్రి కామినేని కుటుంబ విజయాలు, వ్యాపార అభివద్ధి అంశాలపై మాట్లాడారు. ప్యానెల్ చర్చల్లో 'కార్పొరేట్ ప్రపంచంలో అడ్డంకులను అధిగమించడం, 'కార్పొరేట్‌లో నాయకత్వాన్ని ఎలా ప్రదర్శించాలి' వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచరిస్టిక్ సిటీ డైరెక్టర్ కరుణ గోపాల్, గూగుల్ హెడ్ చిత్ర సూడ్, హెచ్ఎంఏ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శరత్ చంద్ర మారోజు, కార్యదర్శి వాసుదేవన్ జి, రమేష్ లక్ష్మణన్, జాయింట్ సెక్రెటరీ వందనా సంబ, కన్వీనర్ చేతనా జైన్ పాల్గొన్నారు.



# మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన సంజూ


- **శతకంతో చెలరేగిన శాంసన్**

**బలగం టీవీ, చెన్నై**

పొట్టి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ మళ్లీ ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో వరసగా మూడు మ్యాచుల్లో విఫలమైన సంజూ.. చెపాక్‌లో చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను సంబురాల్లో ముంచెత్తుతూ ఈ ఎడిషన్‌లో తొలి శతకం కొట్టేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సంజూ ముకేశ్ ఓవర్లో సింగిల్‌తో 26 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. పసుపు జెర్సీతో అతడికిదే మొదటి యాభై కావడంతో.. మనసు తేలికైనట్టుగా కనిపించాడు శాంసన్. కలల జట్టైన చెన్నై సూపర్ కింగ్స్ తరఫున దుమ్మురేపాలనుకున్న సంజూ శాంసన్ ఎట్టకేలకు బ్యాట్ ఝులిపించాడు. ఐపీఎల్‌లో తొలిసారి సీఎస్కేకు ఆడుతూ.. మూడు మ్యాచుల్లో నిరాశపరిచిన సంజూ శనివారం తన తడాఖా చూపించాడు. వరల్డ్‌కప్ ఫామ్‌ను అందుకుంటూ బౌండరీలతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల భరతం పట్టాడు.

## వైభవ్ ఆటకు అంతా ఫిదా కావాల్సిందే

**బలగం టీవీ, న్యూఢిల్లీ**




గతేడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ ఆట చూశాక.. ఏదో గాలివాటం ప్రదర్శన అంటూ కొట్టిపడేసినవారూ లేకపోలేదు. కానీ దేశవాళీతోపాటు అండర్–19 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో వైభవ్ ప్రదర్శన అద్భుతమనే చెప్పాలి. సరేలే.. అక్కడున్నవారంతా వైభవ్ మాదిరిగా పిల్లలే కదా అని కామెంట్లు వచ్చాయి. ఎప్పుడైతే ఐపీఎల్ 2026 సీజన్‌లో అడుగుపెట్టాడో.. ఇక్కడ చూపించమనండి అతడి సత్తా ఏంటో అని సోషల్ మీడియాలో సవాళ్లు విసిరారు. ఇప్పటికి రాజస్థాన్ నాలుగు మ్యాచులు ఆడింది. అన్నింటా విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో పరుగుల జోరు మొదలుపెట్టిన వైభవ్.. మ్యాట్ హెన్రీ వంటి అగ్రశ్రేణి బౌలర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇక గుజరాత్‌తో అయితే సిరాజ్, రబాడ, ప్రసిద్ధ్‌కృష్ణనూ వదల్లేదు. వీరంతా ఒకెత్తు అయితే.. ముంబయితో మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా వేసిన తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు వైభవ్. అరే.. బాబూ వాళ్లేమీ గల్లీ బౌలర్లు కాదు.. ప్రపంచంలోనే టాప్ బౌలర్లు.. అలాంటివారికి కాస్త రెస్పెక్ట్ ఇవ్వు అనే ఫ్యాన్స్‌కు తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు ఈ 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. ఇక జోష్ హేజిల్ వుడ్, భువనేశ్వర్ కుమార్ సంగతి సరేసరి. వారికీ చుక్కలు చూపించాడు. ఈ సీజన్‌లో 266 స్ట్రైక్‌రేట్‌తో నాలుగు మ్యాచుల్లో 200 పరుగులు రాబట్టాడు.



## అభిషేక్ శర్మ రికార్డు

**కేవలం 18 బంతుల్లో హాఫ్ సెంచరీ**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడతున్నాయి. ఎస్ఆర్‌హెచ్ పవర్ హిట్టర్, అభిమానుల 'పులి' అభిషేక్ శర్మ వీర విధ్వంసం చేశాడు. పంజాబ్ బౌలర్లపై సిక్సర్లు, బౌండరీలతో విరుచుపడి కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదేశాడు. తన బ్యాటింగ్ పార్ట్‌నర్ ట్రావిస్ హెడ్(38)తో కలిసి తొలి వికెట్‌కు ఏకంగా 120 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీల్లో అభిషేక్ శర్మ అరుదైన రికార్డును నమోదు చేశాడు.

పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఐదో ఓవర్లో విజయ్ కుమార్ వైశాఖ్ వేసిన నాలుగో బంతికి భారీ సిక్సర్ బాది అభిషేక్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో ఐపీఎల్ టోర్నీలో 20 కన్నా తక్కువ బంతుల్లో అత్యధిక సార్లు హాఫ్ సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా అరుదైన గుర్తింపు సాధించాడు. గత ఐపీఎల్ సీజన్లలో అభిషేక్ ఇప్పటికే నాలుగుసార్లు వేగవంతమైన హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత నికోలస్ పూరన్ నిలిచాడు. ఐపీఎల్‌లో నాలుగుసార్లు 20 కంటే తక్కువ బంతుల్లో పూరన్ హాఫ్ సెంచరీలు సాధించాడు. జేక్ ఫ్రేజర్, ట్రావిస్ హెడ్, వైభవ్ సూర్యవంశీ మూడుసార్లు 20 బంతుల్లోపే హాఫ్ సెంచరీ చేశారు. ఇక ఐపీఎల్ చరిత్రలోనే వేగవంతమైన అర్ధ శతకం రాజస్థాన్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ పేరు మీద ఉంది. 2023లో అతడు కోల్‌కతాపై కేవలం 13 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసిన విషయం తెలిసిందే.



## క్రీజులో వైభవ్ పరిణతి ఆశ్చర్యకరం

**భువనేశ్వర్ కుమార్**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ స్థాయి బౌలర్లను ధైర్యంగా ఎదుర్కొంటూ తన ప్రతిభను చాటుకుంటున్నాడు. శుక్రవారం గౌహతి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 26 బంతుల్లో 78 పరుగులు బాది మ్యాచ్‌ను తన జట్టు వైపు తిప్పాడు. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ వంటి అనుభవజ్ఞులైన బౌలర్లను సైతం అతను ధాటిగా ఎదుర్కొన్న తీరు ప్రత్యేకంగా నిలిచింది.

మ్యాచ్ అనంతరం ఆర్సీబీ సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ మాట్లాడుతూ, "టీ20 ఫార్మాట్‌లో వయస్సుకు ప్రాధాన్యం లేదు. వైభవ్ చిన్నవాడైనా క్రీజులో అతని పరిణతి ఆశ్చర్యకరం. అతను ఆడిన ఇన్నింగ్స్ అద్భుతం" అని ప్రశంసించాడు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ వ్యూహాలు సరిగా పనిచేయలేదని భువీ అంగీకరించాడు. పవర్‌ప్లేలో క్యాచ్ మిస్ అవడం, బౌలింగ్‌లో పొరపాట్లు జరగడం వంటి అంశాలు మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేశాయని తెలిపాడు. అయితే వైభవ్ ఆడిన షాట్లు అత్యున్నత స్థాయిలో ఉన్నాయని కొనియాడాడు.

ఇదిలా ఉండగా, ఆర్సీబీ ఒక దశలో 94 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో కెప్టెన్ రాజత్ పటీదార్ 63 పరుగులతో పోరాడగా, వెంకటేష్ అయ్యర్, రొమారియో షెఫర్డ్ సహకారంతో జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించింది. అయినప్పటికీ వైభవ్ సూర్యవంశీ మెరుపుల ముందు విజయం చేజారింది. ఈ మ్యాచ్‌తో వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో కొత్త సంచలనంగా నిలుస్తుండగా, అతని భవిష్యత్తుపై భారీ అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

## డెకాయిట్..అడవి శేష్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన



### నటుడు నాని ప్రత్యేక అభినందనలు

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ 'డెకాయిట్' శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించాడు. అడివి శేష్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ప్రదర్శన అని, 'డెకాయిట్' ఒక నిజమైన బ్లాక్ బస్టర్ అని ఎక్స్ వేదికగా కొనియడారు. 'డెకాయిట్' సినిమా ప్రీమియర్ చూసిన అనంతరం నాని తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ, 'డెకాయిట్.. ఒక నిజమైన బ్లాక్ బస్టర్! ఈ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అస్సలు మిస్ కావద్దు. అడివి శేష్ అద్భుతంగా నటించాడు, తన కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్. అడివి శేష్‌కు, రచయిత అబ్బూరి రవి గారికి, స్క్రీన్ ప్లే విభాగానికి నా అభినందనలు అని నాని పేర్కొన్నారు. అలాగే హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, 'మృణాల్.. ఈ పాత్రలో నువ్వు చాలా అందంగా లీనమైపోయావు. నీ ఖాతాలో మరో గొప్ప సినిమా చేరింది' అని ప్రశంసించారు. చిత్ర దర్శకుడు షనీల్ డియో పనితీరును, సంగీతాన్ని మరియు విజువల్స్‌ను నాని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఈ ఏడాదిలోనే ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని నాని కొనియాడారు. నాని చేసిన పోస్ట్‌పై అడివి శేష్ స్పందిస్తూ, థాంక్యూ సో మచ్ బిగ్ బ్రో. మీ రివ్యూ చూశాక మా టీమ్ అంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ మాటలు నాకు ఎంతో ప్రత్యేకం. నిజంగా నా మనసు నిండిపోయిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాకు ప్రీమియర్ నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో 'డెకాయిట్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నటుడు ప్రభాస్ లెజెండ్



### దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు

బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు.రెబల్ స్టార్..ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలాసింపుల్‌గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్.సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడినుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# కథలో బలం లేకున్నా కథనంలో కొత్తదనం




### డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి (కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్ధం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం 'ప్రేయసి రావే' లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది.హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్నివేశాల్లోనూ అదరగొట్టారు. తన జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు. భీమ్స్ నేపథ్య సంగీతం, పాటలు ఆకట్టుకుంటాయి. ఛాయాగ్రహణం.. నిర్మాణ విలువలు బాగున్నాయి.




## మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.






## దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి.. దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.. మేకర్స్ నుంచి ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




## కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహం నిదా' పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.